క్లుప్తంగా

నేడు వలంటీర్ల సమావేశం

త్రిపురాంతకం: సచివాలయ వలంటీర్ల సమావేశం బాలాత్రిపురసుందరీదేవి ఆలయ బ్రాహ్మణ సత్రం వద్ద మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మరియదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారన్నారు.

వెంకట సుబ్బయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



కలువా వెంకటసుబ్బయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

గిద్దలూరు రూరల్: మండలంలోని ముండ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ కలువా వెంకటసుబ్బయ్య అనారోగ్యం కారణంగా ఒంగోలులో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నారాంబాబు ఆదివారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆయన కుమారుడు కలువా సుబ్బారావుకు ధైర్యం చెప్పారు.

గోదాదేవికి ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: కోనేటి వద్ద ఉన్న సంతాన వేణుగోపాల స్వామివారి ఆలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణం అనంతరం మహిళా భక్తులు పసుపు, కుంకుమ, ఒడి బియ్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

యల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: మకర సంక్రాంతి సందర్భంగా స్థానిక యల్లమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యంలో భక్తులు, మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ నాయకులకు శుభాకాంక్షలు

తాళ్లూరు : ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి, మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వైవీ భద్రా రెడ్డిలకు తాళ్లూరు మండల ప్రజా ప్రతినిధులు సోమవారం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మ పీడీ శ్రీనా రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస



ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ,నాయకులు

రావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచ్ పీఎస్ శ్రీకాంత్ రెడ్డి, గంగిరెడ్డిపాలెం యలమందా రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

జూదరుల అరెస్టు

యర్రగొంపాలెం: కోడి పందేలు ఆడుతున్న 8 మందిని ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై జి.కోటయ్య కథనం ప్రకారం.. మండలంలోని కొలుకుల పంచాయతీ చెన్నరాయుని గ్రామానికి సమీపంలోని పొలాల్లో కోడి పందెం శిబిరంపై పోలీసులు దాడి చేశారు. 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.13,720 నగదు, మూడు పందెం కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

కొమరోలులో...

కొమరోలు: కోడి పందెం నిర్వహిస్తున్న శిబిరంపై కొమరోలు ఎస్‌ఐ ఎ.సుబ్బరాజు ఆదివారం దాడులు నిర్వహించారు. ఆరుగురిని అరెస్టు చేసి 9 కోళ్లను, 3800 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

తర్లుపాడులో...

తర్లుపాడు: మండలంలోని రోలుగుంపాడు పరిధిలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని తాడివారిపల్లె పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. రెండు పందెం కోళ్లు, రూ. 39,2000 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి. ముక్కంటి తెలిపారు.

ముగ్గురికి గాయాలు

ముండ్లమూరు: మండలంలోని పోలవరరం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానిక ఎస్టీ కాలనీకి చెందిన ఇండ్ల బ్రహ్మేశ్వరరావు, అభిరాం, వి. ప్రశాంతి అద్దంకి వెళ్లి సినిమా చూసిన అనంతరం స్వగ్రామం బయలుదేరారు. దర్శి- అద్దంకి ప్రధాన రహదారిలోని పోలవరం క్రాస్ రోడ్డు వద్దకు రాగానే ఎదురగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో ముగ్గురికీ గాయాలయ్యాయి. 108 వాహనంలో అద్దంకి అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.



మార్కాపురం: స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కేపీ దంపతులు, భక్తులు



గిద్దలూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా



పెద్దారవీడు: ఏనుగులదిన్నెపాడులో రంగుల ముగ్గు

అంబరాన్నంటిన సంబరాలు



గంగిరెద్దుకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ దంపతులు



పుల్లలచెరువు: రంగవల్లులు వేస్తున్న బాలికలు



బేస్తవారిపేట: ఉత్సాహంగా చిన్నారుల మ్యూజికల్‌చైర్స్



కంభంలో స్వామివారి గ్రామోత్సవం..

దర్శి: పశ్చిమ ప్రాంతంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. దర్శి మండలంలో ఆటలు, ముగ్గుల పోటీలు, ఇతర ఆటల పోటీలతో పండుగవాతావరణాన్ని ఆనందంగా గడిపారు. సందువారి పాలెంలో సీఐటీయూ, డీవైఎఫ్‌ఐ, ఐద్వా ప్రజా సంఘాల వారు పలు పోటీలు నిర్వహించారు. వెలమవారి వీధిలో సైకిల్‌స్లో, లెమన్ స్పూన్, గోతాల దూకుడు, కుర్చీలాట నిర్వహించారు. ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఆదివారం శింగంపల్లెలోని పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పరుగు పందెం పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. జెడ్పీటీసీ బుడతా మధుసూదన రావు, ఉయ్యాలవాడ సర్పంచ్ విజయబాస్కర్, గడికోట సర్పంచి బంగారు, వైఎస్సార్ సీపీ నాయకులు రాజశేఖర్, సురేష్ పాల్గొన్నారు.

మార్కాపురం: హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గంగిరెద్దుల వారు పాత దుస్తులు తీసుకున్నారు. ఎమ్మెల్యే కేపీ గంగిరెద్దులకు నమస్కారం చేసుకున్నారు.

పుల్లల చెరువు: పోట్లపల్లి లక్ష్మీనరసమ్మ చలమయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో 30 మంది బాలికలు ముగ్గులు పోటీలో పాల్గొన్నారు. బహుమతులను అందజేశారు. అలాగే ధనుర్మాసం సందర్భంగా నగరసంకీర్తన ఆదివారం నిర్వహించారు. కమిటీ సభ్యులు కె.జానకిరఘు, జి.గురునాథం, జి.గోపి, జి. భాస్కరరావు, యు. హనుమంతరావు పాల్గొన్నారు.

తాళ్లూరు: కొత్తపాలెంలో జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్ , ట్రాక్టర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కొర్రపాటి వారి పాలెంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పాటల కచేరీ నిర్వహించారు. చైర్మన్ పులి అంజిరెడ్డి, ఉప సర్పంచి పులి ప్రసాద రెడ్డి, వైస్ ఎంపీపీ ఎంపీ నాగార్జునరెడ్డి, సర్పంచ్ ఎం. వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ మంచాల వలసారెడ్డి, ఉప సర్పంచి ఇంద్రసేనా రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రమణారెడ్డి బహుమతులు అందించారు.

దొనకొండ: స్థానిక విజయాంజనేయస్వామి దేవాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి సమక్షంలో ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాతలు నూనె డేవిడ్‌రాజు, ఎస్.నాగసుబ్బారెడ్డి, కె.రఘునాథరెడ్డి, కొంగలేటి ఆనంద్, యం.నాగేశ్వరరెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, పోశం ఆంజనేయరెడ్డి, ఎంపీపీ ఉషామురళీ, ఎస్‌ఐ సైదుబాబు, రామిరెడ్డి, మిండాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: పందిళ్లపల్లెలో సుఫల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలు, యూత్‌కు ఆటల పోటీలు, కోలాటం నిర్వహించారు. గొట్టమిండ్ల కోటసత్యమాంబదేవి ఆలయం వద్ద ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు వెండి నాణేలు బహుమతులుగా అందజేశారు.

కురిచేడు: ఏ గ్రామంలో నైనా విద్యాధికులుంటే ఆ గ్రామం తప్పకుండా అభివృద్ధి చెందుతుందని దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి అన్నారు. పడమర గంగవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డెన్నపల్లిలో సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ కాసుభాస్కరరెడ్డి, ఆయన సోదరుడు కాసు బ్రహ్మరెడ్డి కాసుకోటి రెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన వివిధ రకాల ఆటలపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. దర్శి శాసనసభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ శాసనసభలో చర్చించటం వలన నేడు రాష్ట్రంలో నూతన విద్యా విధనం అమల్లో ఉందన్నారు. భాస్కరరెడ్డి, ధనిరెడ్డి వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, యం. రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



రాచర్ల: అనుమలవీడు గ్రామంలో ఉత్సవ విగ్రహాలు

గిద్దలూరు రూరల్: కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సీతారామలక్ష్మణ స్వాముల వారి పార్వేట కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రిటన్ రోడ్డు, సాయిబాబా ఆలయం మీదుగా నిర్వహించారు.

రాచర్ల: ఆకవీడు, రాచర్ల, గుడిమెట్ట, అనుమలవీడు, గౌతవరం, జేపీ చేరువు, యడవల్లి, సోమిదేవిపల్లె, చోళ్లవీడు, చినగానిపల్లె గ్రామాల్లో దేవస్థానాల ఎదురుగా కులుకు భజనలు, ముగ్గుల పోటీలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనుమలవీడులో మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్‌భూపాల్‌రెడ్డి కుమారుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

పెద్దారవీడు: స్థానిక జెడ్పీహెచ్ పాఠశాల హెచ్ ఎం ఎస్ రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు కిశోర్ పర్యవేక్షణలో విద్యార్థులు కోలాట ప్రదర్శించారు. ఏనుగులదిన్నెపాడులో ముగ్గుల పోటీలను నిర్వహించిన అనంతరం బహుమతులు ప్రదానం చేశారు.



గొట్లగట్టులో పతంగులు ఎగురవేస్తున్న చిన్నారులు

పెద్దదోర్నాల: స్థానిక శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారి మూలవీరాట్‌కు విశేష పూజలు నిర్వహించారు. సంక్రాంతిలో భాగంగా ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లికలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

కురిచేడు: గంగదొనకొండలోని శ్రీ గంగా భవాని దేవాలయం ధర్మకర్త వేమా వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాక్టర్ రివర్స్ పోటీలు జరిగాయి. పార్శ్వపు హనుమంత రావు ప్రథమ బహుమతి, కొండబోయిన చిన్న ఏడుకొండలు ద్వితీయ, గోగు చిన్న ముసలయ్య తృతీయ బహుమతి గెలుచుకున్నారు. సర్పంచ్ ప్రతినిధి ఆసుపల్లి చెన్నారెడ్డి, ఆలయధర్మకర్త వేమా వెంకటనారాయణ, గ్రామపెద్దలు చేతుల మీదుగా అందజేశారు. కాట్రాజు చిన్నవెంగయ్య, పరిమిశెట్టి చలమయ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

కంభం: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, రాములవారి గుడిలో ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పూజలు నిర్వహించారు.

మార్కాపురం టౌన్: సంక్రాంతి పర్వదినం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీలక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు పార్వేట నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి.కేశవరావు, పి.నరసింహారావు, చెక్కా మాలకొండ నరసింహారావు, నరసింహ, రామకృష్ణ పాల్గొన్నారు.



ముండ్లమూరులో ముగ్గులు వేస్తున్న మహిళలు

పొదిలి రూరల్: పండగలు ప్రజల ఐక్యతకు దోహద పడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. కాటూరివారిపాలెంలో జరిగిన వేడకల్లో పాల్గొన్నారు.మాకినేని వెంకట రమణయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. రమేష్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ హై, చాగంటి వెంకట కృష్ణారావు, నరసింహరావు, కాటూరి శేషగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండల కేంద్రం వేముల, మారెళ్ల, పసుపుగల్లు, ఈదర, రమణా రెడ్డిపాలెం గ్రామాలలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ముండ్లమూరులో ముగ్గులు, మ్యూజికల్ చైర్స్ , స్లో బైక్, ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

కొనకనమిట్ల: రైతన్నలు ఎడ్లను పూజించారు. అనంతరం పొలాలకు వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇష్టమైన వంటకాలను చేసుకుని భుజించారు.



తాళ్లూరు: బొద్దికూరపాడులో స్వామి వారి గ్రామోత్సవం




కురిచేడు: ట్రాక్టర్ రివర్స్‌పోటీలు తిలకిస్తున్న గ్రామస్తులు



పెద్దారవీడు: పెద్దారవీడులో కోలాటం వేస్తున్న బాలికలు



కురిచేడు:విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ



పొదిలి: కాటూరివారిపాలెంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



దొనకొండలో బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, ఎస్‌ఐ



తాళ్లూరు: ఒత్తపాలెంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు



బేస్తవారిపేట: పందిళ్లపల్లెలో హోరాహోరీగా మహిళల కబడ్డీ

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మార్కాపురం: సంక్రాంతి పురస్కరించుకుని వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని నాయుడు బజారులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. 125 మంది మహిళలు పాల్గొన్న పోటీల్లో విజేతలకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ బహుమతులు అందజేశారు. చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ పి.కేశవరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వి.రాధిక, అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రామారావు, పెసల సుబ్రహ్మణ్యం, ప్రతినిధులు డీవీ ప్రసాదరావు, జి.కిరణ్‌కుమార్, ఎస్.సురేంద్ర, ఎన్.లావణ్య, టీవీ లక్ష్మీనారాయణ, వెలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోశారు. బోడపాడులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భూసారపు గౌతమి, జి.సుబ్బలక్ష్మి, వర్షితలకు బహుమతులు అందజేశారు.



మార్కాపురం: విజేతలకు బహుమతిని అందజేస్తున్న చైర్మన్ కృష్ణ

హోరా హోరీగా కబడ్డీ పోటీలు

కొనకనమిట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని గొట్లగట్టు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. సోమవారం సాయంత్రం జరిగిన సెమీ ఫైనల్ కబడ్డీ పోటీలను మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. సెమీ ఫైనల్ పోటీల్లో హోరా హోరీగా తలపడ్డ వైజాగ్ చరణ టీం, గొట్లగట్టు గుమ్మా శ్రీను టీం, వింజవర్తిపాడు కొక్కెర చిన్నా టీం, గొట్లగట్టు రాహుల్, పెదారికట్ల, గరిమినపెంట, నాగంపల్లి, పొదిలి, రెడ్డెంవారిపల్లి టీమ్‌లు నువ్వా, నేనా రీతిలో తలపడ్డాయి. రిఫరీలుగా రవీంద్రబాబు, బాలగురవయ్య, ఉప్పుటూరి శ్రీనివాసులు, అచ్చయ్యలు వ్యవహరించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, పోటీల నిర్వాహకులు ఉప సర్పంచ్ గాడి కోనేటి రెడ్డి, గుమ్మా శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటకొండయ్య, మాజీ సర్పంచ్‌నాగం బాలగురవయ్య, కొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి పెదవెంకటయ్య, గోనుగుంట్ల శ్రీనివాసులు, సర్పంచ్‌లు పిన్నిక పిచ్చయ్య, సచివాలయ కన్వీర్‌లు ఎస్ ప్రాసాద్, అనుకు ఏడుకొండలు, వార్డు సభ్యులు ఉబ్బరపు చినకాశయ్య, మారంరెడ్డి వెంకటస్వామిరెడ్డి, కె.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ క్రీడాకారులతో ఎమ్మెల్యే కేపీ, ఉడుముల

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న రమణారెడ్డి

దర్శి: తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్‌సీ రమణా రెడ్డి అన్నారు. స్థానిక ఏపీ టీఎఫ్ కార్యాలయంలో 35 సంఘాలతో కూడిన కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ టైం స్కేల్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి రావాల్సిన అరియర్స్ వెంటనే చెల్లించాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి జాన్, కార్యకర్తలు వెంకటయ్య, బసవయ్య, రామారావు, శ్రీనివాసరావు, రామ్మూర్తి, రమణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



కొమరోలు : జమాల్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న కామూరి రమణరెడ్డి

కొమరోలు: మండలంలోని గుంరెడ్డిపల్లె గ్రామం వద్ద రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జమాల్‌కు వైఎస్ఆర్ సీపీ నేత, మనోజ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కామూరి రమణరెడ్డి సోమవారం రూ. 25వేలు అందజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

బస్సు ఢీ.. బాలుడికి గాయాలు

పొదిలి రూరల్: ఆర్టీసీ బసు ఢీ కొని బాలుడుకి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి పొదిలి మండలంలోని మాదాలవారిపాలెం సమీపంలో పొదిలి-మార్కాపురం రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామాయణ కండ్రికకు చెందిన కోవెలకుంట్ల శివరామ్ (12) రహదారా దాటుతుండగా వెంకటగిరి డిపోకు చెందిన ఆర్టీసీ బసు శ్రీశైలం నుం ఇ తిరుపతికి వెళుతుండగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

గుంటి గంగా భవానికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న దర్శి డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి

తాళ్లూరు: గుంటి గంగా భవాని అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులు ఐదు చీరలు బహూకరించారు. ఆలయానికి రూ. 26,795 ఆదాయం వచ్చినట్లు ఆర్‌ఏ శ్రీనివాసరావు తెలిపారు. దర్శి డీఎస్పీ నారాయణ స్వామిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై నరసింహారావు, ఆలయ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఈఓ భాస్కర్ రెడ్డి, ఆలయ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.